
# నవభూమి
## జిల్లా అనుబంధం
03 సెప్టెంబర్,2025 బుధవారం పేజీలు:9
www.epaper.navabhoomi.in



# పేదవారి సొంతింటి కల నెరవేరనుంది

- బెండాలపాడు చారిత్రక ఘట్టం
- నేడు సీఎం చేతుల మీదుగా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మంగళవారం బెడాలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు



గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు. మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో



పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు.

గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# నేటి ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు

- ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** చంద్రుగొండ మండలం బెండలపాడులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. చంద్రుగొండ మండలంలో నేడు జరగబోయే కార్యక్రమానికి బందోబస్తు విధులు నిర్వర్తించడానికి విచ్చేసిన అధికారులు, సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్ నందు సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలను చేశారు. సుమారుగా 1200 మంది పోలీసులతో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారులు,సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశానికి



హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు విఎం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూర్ మరియు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా కొత్తగూడెం నుండి విఎం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూర్, తల్లాడ మరియు కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసు వారు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్‌ను పాటించి, వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయాలి

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 2 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెండలపాడు లో బుధవారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన ఏనుకూరులో మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేయటం చారిత్రాత్మక తీర్పు అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన బీసీ డిక్లరేషన్ అన్ని రాష్ట్రాలకు ఆదర్శం అన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి పేదల కోసం, రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని సూచించారు. బెండలపాడులో జరిగే ముఖ్యమంత్రి పర్యటనకు మండలంలోని కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, భూక్య చందులాల్ నాయక్, భూక్యాలాలు నాయక్,ప్రభావతి రెడ్డి, జెర్రిపోతుల సుందర్రావు,లచ్చిరాం నాయక్,వాసిరెడ్డి సత్యనారాయణ, లెనిన్, నాగరాజు పాల్గొన్నారు



# లింగగూడెం పంచాయతీలో వీధి లైట్లు లేవు

**గుండాల సెప్టెంబర్ 2 నవభూమి:** గుండాల మండల పరిధిలోని లింగగూడెం గ్రామపంచాయతీ కొన్ని రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు. దాంతో సాయంత్రం పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వానా కాలం కావడంతో సాయంత్రం వేళ పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు. గ్రామ కార్యదర్శికి తమ సమస్యలు చెప్పినప్పటికీ పంచాయతీలో నిధులు లేవని సాకు చెప్తున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లింగగూడెం గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గార్లలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 2:** దివంగత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం గార్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి రాజశేఖర్ రెడ్డి కృషిని మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, షేక్ యాకుబ్ పాష,బానోతు హాతిరాం, రాము, భూక్యా బాబు లాల్, వెంకటేశ్వర్లు, శ్రీను గౌడ్, మల్లి బాబు, రావూజీ, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో బిఆర్ఎస్ పార్టీ నిరసన



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 2:** కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం గార్ల లో ఆ పార్టీ కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమానికి చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ పై అభాసుపాలు చేసేందుకు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల విచారణకు సి బి ఐ అప్పగించేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఖండించాలని పలువురు నాయకులు కోరారు. అనంతరం ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధా కృష్ణ, గార్ల మాజీ ఎంపిటిసి శీలం శెట్టి రమేష్, మురళి, ఖదీర్, శ్రీనివాస్, బాలు, తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమ ప్రదాత వైయస్సార్

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 2:** పేద ప్రజల సంక్షేమ ప్రదాత వైయస్సార్ అని పందిళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ అనంతరెడ్డి, దేవరపల్లి రవికుమార్ రెడ్డి లు కొనియాడారు. మంగళవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి, రవి కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్సార్ అని కీర్తించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించి ప్రతి పేదవాడి గుండెల్లో వైయస్సార్ నిలిచిపోయారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. రాష్ట్ర రాజకీయాలలో జరగని ముద్ర వేసిన వైయస్సార్ నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నారంటే ఆయన అందించిన సుపరిపాలనే మరణమని, రాజకీయాలలో నిస్వార్థ రాజకీయ మహా నాయకుడు అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఇనుకుళ్ళ నాగసురారెడ్డి, చల్లా వెంకటేశ్వర రెడ్డి, ఎనుముల తిరుపతిరెడ్డి, మండే రాములు, వాకా వీరారెడ్డి, ఇనుకుళ్ళ సీతారాం రెడ్డి,



దేవరపల్లి సుధాకర్ రెడ్డి, మండే శ్రీనివాసరావు, వాకా కనకా రెడ్డి, చల్లా వెంకటేశ్వర రెడ్డి, ఆనం నరేష్, ఆనం లచ్చిరెడ్డి,
ఎనుముల సైదారెడ్డి, చల్లా బద్రారెడ్డి, అలవాల జనార్ధన్, మాజీ ఎంపిటిసి ఓర్సు వీరభద్రం, నెంబర్ వెంకటేశ్వర్లు, రెడ్డి మల్ల వెంకటేశ్వర రెడ్డి, చిట్ల వెంకటరెడ్డి తాళ్లూరి నాగరాజు, తాళ్లూరి రామారావు, ఈర్ల వీరబాబు, వెంకట నర్సు, అలవాల వెంకట నరసయ్య, లింగం రాంబాబు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# 43% బీసీ రిజర్వేషన్లకై పోరాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పదేళ్ల పాలనలో బీసీలను అణగదొక్కిన కేసీఆర్
- బీసీ రిజర్వేషన్ పట్ల నాటకాలు ఆడుతున్న బిఆర్ఎస్, బిజెపి
- కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 2:** బీసీలకు 43% రిజర్వేషన్లకు అంకితభావంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం చింతకానిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 43% రిజర్వేషన్లు అమలు చేసేందుకై పోరాడుతున్నదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పకడ్బందీగా బీసీ కులగలను చేసి బీసీ బిల్లును తెచ్చి, వెనకబడిన తరగతులకు రాజకీయ సుస్థిర స్థానం కల్పించాలన్న ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ల ఆశయాల మేరకు బీసీలకు జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యంతో పని చేస్తూ, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, బీసీ కమిషన్ వేసి అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేయడం కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనం కాదని సూటిగా ప్రశ్నించారు. బీసీ బిల్లును గవర్నర్, రాష్ట్రపతికి పంపి ఆలస్యం అవుతుంటే, కోర్టు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ



చేయమంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చిందని తెలియజేశారు. కులగణన, బీసీ కమిషన్, డేడికేషన్ కమిషన్ తో పాటు క్యాబినెట్ ఆమోదం, అసెంబ్లీ ఆమోదం ఆర్డినెన్స్ తెచ్చి బీసీ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ బిల్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ అన్నారు. పదేళ్ల పరిపాలనలో కెసిఆర్ బలహీన వర్గాలను అనగదొక్కారని విమర్శించారు. రాజకీయ, సాంకేతిక న్యాయపరమైన అడ్డంకులు వచ్చిన ఎదుర్కొని నేడు బీసీల రిజర్వేషన్ల విషయంలో సమర్ధవంతంగా చిత్తశుద్ధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ,కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నెరవేరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, హామీల అమలు, బిసి రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా కొనసాగుతున్నదన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లందరూ కాంగ్రెస్ పక్షాన అండగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీ ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే) కూరపాటి కిషోర్, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, కోపురి పూర్ణయ్య, బోర్ర ప్రసాద్ రావు, తూము కోటేశ్వరరావు, అబ్దుల్ మజీద్, ఎస్.కె కాసిం, ఎస్డి షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

- ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్

**గుండాల సెప్టెంబర్ 2 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో సోమవారం జరిగిన ప్రగతిశీల యువజన సంఘం. (పి వై ఎల్) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి విద్యాలయం లో వూకె శ్రావణ్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య మాట్లాడుతూ గుండాల మండలంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగ భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ 18 నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకపోగా గల్లీకో మందు షాపులు, అట్లాగే స్కూల్లో ఎదుట మత్తు పదార్థాలు అందనంత ఎత్తుకు ఎదిగి పోవడం వల్ల నిరుద్యోగులు యువతకు మత్తు పాణ్యాలు ప్రేరేపిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని ప్రగతిశీల యువజన సంఘం పిలుపునిస్తున్నాం. డివిజన్ కార్యదర్శి సనప కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో గ్రామాలలో మురికి కాలువలలో శాంటేజర్ దోమల మందులు స్ప్రే చేయాలని సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ గ్రామాన హెల్త్




క్యాంపులు నిర్వహించాలని అట్లాగే. ప్రభుత్వ హాస్పిటల్ బలోపతం చెయ్యాలి. ప్రవేట్ హాస్పిటల్ పేజీల దోపిడీని నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కుంజ నరేష్, కొమరం సమ్మయ్య, మడక్కం లాలయ్య, ఈసం ప్రభాకర్, మోకాళ్ళ పాపయ్య, వజ ధర్మరాజు, పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# విప్లవ సంస్థల ఐక్యత ఎపుడు...?

■ బూర్జువా పార్టీలనూ ఎన్నికలలో గెలిపించడమేనా?
■ ప్రజలకు జరుగుతున్న నష్టం గుర్తించరా?
■ సైద్ధాంతిక విభేధాలు పక్కన పెట్టి ఐక్యం కాలేరా
■ ప్రజాభిప్రాయం కంటే సొంత ఎజెండా ముఖ్యమా

**గుండాల సెప్టెంబర్ 2 నవభూమి:** మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచనతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలమైన ఎర్రజెండా పార్టీగా అవతరించిన న్యూడెమోక్రసీ లో రానురాను అంతరించే స్థితికి చేరుకుంటుంది. కాళ్లు కార్మిక రంగం – బుర్ర బూర్జువా రంగంగా మారిపోయింది. వరస అంతర్గత సంక్షోభాలు ఎదుర్కొంటూ బూర్జువా పార్టీలకు ధీటుగా వర్గపోరాటం మరచి వర్గపోరులో మునిగి తేలుతున్నది. చీలికలు పేలికలుగా మిగిలిపోతుంది. ఇల్లెందు నియోజకవర్గ పరిధిలో గత నాలుగు దశాబ్దాలుగా అజ్ఞాత దళాలతో ఆధిపత్యం చెలాయించగలిగింది. ఇల్లెందు అసెంబ్లీని ఐదు సార్లు గెలిచి రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో మారిన రాజకీయ సమీకరణాలు, పెలిగిన నిర్బంధంతో ఏర్పడిన మొదటి చీలిక వలన చంద్రన్న, రాయల వర్గాలుగా ఏర్పడ్డాయి. నేడు రాయవర్గం నుండి మాస్ లైన్ ప్రజాపంథా ఏర్పడింది. చంద్రన్న వర్గం లో అశోక్ నాయకత్వంలో మరో వేరు కుంపటి పెట్టుటకు రంగం సిద్ధం అవుతుంది. నేడు సీపీఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ ఇతర విప్లవ కమ్యూనిస్టు సంస్థల చీలికలతో విప్లవోద్యమంతో పాటు విప్లవ సంస్థల రాజకీయ సంస్కృతి బలహీనపడి కొన్ని అన్యవర్గ ధోరణులు బలపడ్డాయి. త్యాగాలంటే అరెస్టులు, జైళ్లు, లాటీ, తూటాలు, ప్రాణార్పణలనేది నిజం. ఇక్కడ ప్రస్థావించేది అవి కాదు. భౌతిక పరిస్థితుల్ని బట్టి కొత్తరకం త్యాగాలు తెరపైకి ఎక్కాయి. విప్లవ కమ్యూనిస్టు సంస్థలు రెండుగా చీలితే నిర్మాణ బలం తగ్గి పదవులు పెరుగుతాయి. (నిజానికి పదవి కాదు బాధ్యత) కొందరికి కొత్త ప్రమోషన్లు లభిస్తాయి. వారిలో కొందరు తగిన అనుభవం లేకపోయినా ఆచరణలో సమర్ధులుగా ఎదుగుతారు. ఇంకొందరు అనుచిత ప్రమోషన్ ని బాధ్యతగా కాక పదవిగా భావించాల్సివుంది. నేడు కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర శక్తులు, లౌకిక శక్తులు, రిపబ్లికనిస్టులు, ఫెడరలిస్టులు ఎవరమైనా కావచ్చు, నేడు ఫాసిస్ట్ రాజ్యం విచక్షణ లేకుండా మనల్ని వేటాడుతోంది. విభజించి పాలిస్తోన్నది. హిందూ మతోన్మాదం స్వైర విహారం చేస్తున్న నేపథ్యంలో తరతమ స్థాయిల్లో మనందరం నష్టపోతున్నాం. మన నిర్మాణాల్లో కంటే వీటికి హిందూ ఫాసిస్ట్ వ్యతిరేక ఉద్యమ శక్తులు, వ్యక్తులే ఈ ప్రమాదం పట్ల ఎక్కువ అప్రమత్తంగా వున్నట్లు ఓ జనరల్ టాక్ ఉనికిలోకి వచ్చింది. అది పూర్తినిజం కాకపోయినా నేడు విప్లవ కమ్యూనిస్ట్ సంస్థలు పునరాలోచనతో పాటు పునఃసమీక్షలు చేయాల్సి చాలా వుంది. ఈ దిశలో అన్ని విప్లవ శక్తులు, ఎర్ర జెండా పార్టీలు ముందడుగు వేసి ఐక్య కార్యచరణతో స్థానిక ఎన్నికలో పోటీ చేయాలని కార్మికులు కర్షకులు ప్రజలు బడుగు బలహీన వర్గాలు దళితులు ఆదివాసీలు కోరుతున్నారు. ఫాసిస్ట్ ప్రమాదానికి వ్యతిరేకంగా తక్షణ కర్తవ్యంగా బలమైన ప్రజాతంత్ర ఉద్యమ నిర్మాణం కోసం అన్ని కమ్యూనిస్టు విప్లవ పార్టీలు ఐక్యంగా ఎన్నికలో పోటీ చేయాలని కార్మికులు కర్షకులు ప్రజలు విప్లవ శ్రేణులు కోరుతున్నారు.

## రైతులకు యూరియా కొరత నివారణలో పాలకులు విఫలం




**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 2:** వ్యవసాయ రంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని న్యూడెమోక్రసీ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు ఆరోపించారు.

అఖిల భారత రైతుకూలీ సంఘం గార్ల మండల కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కట్టల కోసం రైతులు పక్షుల్లాగా ఎదురుచూస్తూ చెప్పులు, ఇటికలు లైన్ లో పెడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రైతాంగ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు, నాయకులు మట్టపల్లి వీరభద్రం సిహెచ్ గణేష్, గౌని మల్లేష్, గౌని భద్రయ్య, వాంకుడోత్ సక్రు, ఇస్లావత్ భద్రాజి, గుడి చుట్టూ శంకర్, ఇస్లావత్ రాందాస్, సిద్ధబోయిన మంగయ్య, ధరావత్ బాబు సింగ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినికి ఘన సన్మానం



**అశ్వాపురం సెప్టెంబర్ 2 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుకుంటున్న ఎంపీసీ గ్రూప్ విద్యార్థిని ఎస్.కె అఫ్రీన్ ని అంథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మహబూబ్నగర్ నిర్వహించిన స్టేట్ లెవెల్ మీటిలో జావేరియంత్రం సెకండ్ ప్రైజ్ విన్నర్ 100 మా హడిల్స్ లో థర్డ్ ప్రైజ్ విన్నర్ గా అదేవిధంగా స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో సెలెక్ట్ అయిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, స్కాట్ సంస్థ యజమాన్యం దోసపాటి పిచ్చేశ్వరరావు అఫ్రిన్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఈఅండ్ఎం డైరక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుమలరావు



**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) సిహెచ్పి గా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరక్టర్(ఈ అండ్ ఎం) గా నియామకమైన ఎం.తిరుమల రావు మంగళవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్ (ఈఅండ్ఎం) ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

## రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి

■ రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగాలి
■ అన్ని ఏరియాల్లోనూ పొదుపు చర్యలు పాటించాలి
■ పోటీని ఎదుర్కోవడానికి బొగ్గు నాణ్యత, ఉత్పత్తి వ్యయం తగ్గించడంపై ప్రత్యేక దృష్టి
■ ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ



**కొత్తగూడెం సెప్టెంబరు 2 నవభూమి ప్రతినిధి:** బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా బొగ్గు నాణ్యత పెంపుదలకు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గింపునకు కృషి చేయాలని సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు, అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ఇందులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మంగళవారం సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, నూతన ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగిందని, జరిగిన నష్టాన్ని పూడ్చుకుని, ప్రస్తుత లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యం నిర్దేశించారు. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. వర్షాకాలం ఓపెన్ కాస్టు గనుల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని, ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలోనూ ఎస్టేట్స్ విభాగం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, రికార్డులను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అనుమతులు వెంటనే సాధించాలన్నారు. కొత్తగూడెంలో వీకే కోల్ మైన్, ఇల్లందులో జే కే ఓ సి గనుల ను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది ప్రారంభించదలచుకున్న మూడు గనుల వల్ల 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, అలాగే వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం తిరుమలరావు, ఈడీ కోల్ మూవ్మెంట్ బి. వెంకన్న, జీఎం( కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, జీఎం(సీపీపీ) ఎ.మనోహర్ కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

## వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ములకలపల్లి సెప్టెంబర్ 2 నవభూమి:** మండలంలోని జగన్నాధపురం గ్రామాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కొరకు వైయస్సార్ చేసిన కృషిని స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కనితి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సున్నం సునీత, మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు, సురభి రాజేష్, మడకం శ్రీనివాస్ పీడియాల వెంకటేశ్వర్లు, షేక్ షఫీ, జగన్నాధపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు పామర్తి కృష్ణ, ఎండి షబ్బీర్, మడకం రవి, వాడే శేషగిరి, కుంజ రాజేష్, మరీదు నాగు పలగాని శోభనాద్రి, రామకృష్ణ తదితరులు నివాళులర్పించారు.

## మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

### నివాళి అర్పించిన కాంగ్రెస్ నేత తుంబూరు దయాకర్ రెడ్డి



**జూలురుపాడు,సెప్టెంబర్ 02 (నవభూమి ప్రతినిధి)–** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై ప్రధాన రహదారిలో కొమురం భీమ్ చౌరస్తాలో గల వై యస్ ఆర్ విగ్రహానికి లేళ్ల వెంకటరెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై యస్ ఆర్ దార్శనికత కలిగిన నాయకుడని,కాంగ్రెస్ పార్టీకి అత్యంత విధేయుడని కొనియాడారు.రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవన ప్రమాణాలను పెంపొందించారని తెలిపారు. ఆయన ప్రజా ప్రస్థానం పాదయాత్ర ద్వారా దశాబ్ద కాలపు తెలుగు దేశం పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఖ్యాతి ఆయనకు దక్కిందన్నారు.అదే మాదిరిగా బి ఆర్ ఎస్ పార్టీ ని మట్టి కరిపించి కాంగ్రెస్ ను గెలిపించిన ఘనత రేవంత్ రెడ్డికి సొంత మయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగి లాల్,దుద్దుకూరు మధు,వేల్పుల నరసింహారావు,రామిశెట్టి నాగేశ్వర రావు, ఇళ్లంగి సుందర్ రావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో అశ్వాపురంలో ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి



**అశ్వాపురం సెప్టెంబర్ 2 నవభూమి:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ వైయస్సార్ సేవలను స్మరించుకుంటూ ఆయన ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు, రైతు రుణ మాఫీ, పేదలకు అనేక సంక్షేమ పథకాల గురించి ప్రస్తావించారు. ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందడుగు వేసిందని, పేద ప్రజలకు అండగా నిలిచారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, తుక్కాని మధుసూదనరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఉపేందర్, చంచల రాము, విజయ్, గుర్రం చెన్నయ్య తదితరులు పాల్గొని వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసింహారావు, విజయ్, ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## రైతులకు సరిపడా యూరియా అందించలేని సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

### ■ పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్



**కొత్తగూడెం / పాల్వంచ సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** రైతులు నాట్లు వేసుకొని గత నెల15 రోజులుగా పొలాలకు యూరియా వేసుకుందామని యూరియా బస్తాల కోసం సొసైటీ కార్యాలయాల వద్దకు వెళితే యూరియా ఉండటం లేదు. పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద గత నెల రోజులుగా వందలాది మంది రైతులు యూరియా కోసం ప్రతిరోజు పడిగాపులు కాస్తున్న యూరియా దొరకడం లేదు. ఈ పరిస్థితిని చూసి ఈరోజు పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల కోసం సొసైటీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏవో శంభో శంకర్ ను యూరియా అందించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ధర్నాని ఉద్దేశించి పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ లు మాట్లాడుతూ గతంలో 2014 నుండి 2023 వరకు తెలంగాణను పరిపాలించినటువంటి కేసీఆర్ రైతులకు ఏనాడు కూడా యూరియా కొరత లేకుండా చూశారని, కేసీఆర్ ముందు చూపుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఏప్రిల్, మే నెలలో యూరియా కేటాయింపులు చేసే సమయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని ఢిల్లీకి పంపించి మన రాష్ట్రానికి కేటాయించే యూరియానే కాకుండా ఇతర రాష్ట్రాలకు కేటాయించే యూరియాను తీసుకొనటువంటి రాష్ట్రాలకు సంబంధించిన కోటాను కూడా మన మన రాష్ట్రానికి తెప్పించడం వలన గత పది సంవత్సరాలు యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా అందించడం కెసిఆర్ కే సాధ్యపడినదని, కానీ 2023 లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ముందు చూపు లేకపోవడం తను ఎక్కడ సీఎం పీఠం నుండి లేస్తే ఆ పీఠం కోసం కాచుకున్న మంత్రులు ఎక్కడ లాక్కుంటారోననే భయంతో రాష్ట్ర పరిపాలన, రైతులను గాలికి వదిలివేసి తన పీఠం కాపాడుకోవడానికి ఢిల్లీకి ప్రదక్షిణలు చేస్తూ రైతులకు సరిపడా యూరియాను అందించడం లేదని, గతంలో 2004 నుండి 2014 వరకు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు అరిగోశపడ్డారని, ఆ కాలంలో యూరియా కోసం రైతులు సొసైటీ కార్యాలయాల వద్ద బారులు తీరి, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురు చూసేవారని, ఖమ్మంలో యూరియా అడిగిన రైతులపై కాల్పులు జరిపి జైల్లో పెట్టారని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సుఖంగా ఉన్నటువంటి రైతులను మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు సరిపడా ఏరియా తీసుకువచ్చి సరఫరా చేయాలని, లేని పక్షంలో సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని, రైతులకు యూరియా సరఫరా చేయకుండా వారిని ఇలాగే గోసపెడితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయాలు, అగ్రికల్చర్ అధికారుల కార్యాలయాలు ముట్టడించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్, కాలేరు సింధుతపస్వి, భూక్య చందు నాయక్, సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, మహమ్మద్ నయీమ్, కందుకూరి నరేష్, కందుకూరి సునీత, అజ్మీరా ముఖేష్, దాసరి సురేష్, నడిగట్ల రంజిత్, షేక్ షరీఫ్, యాంద్రాతి రాజేష్, వరపర్ల జీవన్, ఆర్ అభి తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయక విగ్రహాల నిర్వాహకులకు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

### ■ సన్మానం చేసిన రమేష్ రాథోడ్

**పాల్వంచ టౌన్ సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** హైందవ సంస్కృతి పరిరక్షణ పర్యావరణ హాని చేయని, జీవ వైవిధ్యం కోసం కృషి చేస్తూ పాల్వంచ పట్టణ పరిధిలో గణేష్ గ్రౌండ్, కేటీపియస్ ఏ-కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మట్టి విగ్రహ దాత రామిశెట్టి వెంకటకృష్ణారావు, కమిటీ అధ్యక్షులు భానోత్ వీరన్న, ప్రధాన కార్యదర్శి చెరుకు అశోక్ కుమార్, బొల్లం నవీన్, చెరుకు ఢిల్లు సత్య, ఆడేపు అనూరప్, గోపాలపురపు కమల్, ఎల్లంపల్లి భార్గవ్ సభ్యులకు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అందరూ డిజే లు వాడకుండా వినాయక చవితి నవరాత్రులు నిర్వహించడం గొప్ప విషయం అనీ కొనియాడారు. వారికీ అభినందనలు తెలుపుతూ శాలువా, పూల మొక్కలతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు రమేష్ రాథోడ్, బాలినేని సత్య నారాయణ, క్వాలిటీ కిరణ్ కుమార్, తేజావత్ మోహన్, శంకర్ రాథోడ్ తదితరులు పాల్గోన్నారు.









# డైరెక్టర్ (ఈ అండ్ ఎం)గా భాధ్యతలు చేపట్టిన తిరుమల రావుకు అభినందనల వెల్లువ





**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) సిహెచ్‌పి గా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరక్టర్ (ఈ అండ్ ఎం)గా నియామకమైన మంగళవారం పదివీ బాధ్యతలు చేపట్టిన మోకాళ్ళ తిరుమల రావు ను కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లు అధికారులు ఈ రోజు మంగళవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్ (ఈ అండ్ ఎం) ఛాంబర్ మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిట్ట్ నికోలస్, జిఎం(ఈఈ సెల్) ఏజేఎం మురళీధర రావు, ఏజిఎం (పర్సనల్)లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్, డిజిఎం (పర్సనల్)లు కేసా నారాయణ రావు, బి.రాజ గోపాల్, బి.శివ కేశవ రావు, ఎస్.వేంకటేశ్వర రావు, పి.వేణు గోపాల రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాలలో పోటీలలో రెజోనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల ప్రతిభ




**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 2:** స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్ విద్యార్థులు ఇస్కాన్ వారు రాధాష్టమి సందర్భంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కైవసం చేసుకొని ఆధ్యాత్మిక సత్తా చాటారు. మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు, కృష్ణవేణి శ్లోకాల కంఠస్థ పోటీలలో అనేక పాఠశాలలు పాల్గొన్నప్పటకి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. ఒ.ఆర్యన్ షణ్ముఖ్ 7వ తరగతి, ఎన్. శ్రావణ్ జయంత్ 6వ తరగతి ప్రథమ బహుమతి సాధించగా, జి.సాత్విక్ 6వ తరగతి ద్వితీయ బహుమతి వి. వెంకట బద్రి నారాయణ 5వ తరగతి తృతీయ బహుమతి సాధించారని తెలియజేసారు. తమ పాఠశాలలో ఆట పాటలతో, ఆధ్యాత్మికతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

# గణేష్ నిమజ్జనం ఘాట్‌ను పరిశీలించిన పోలీస్ కమిషనర్






**ఖమ్మం క్రైం నవభూమి సెప్టెంబర్ 2:** గణేష్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా, నగర మేయర్ నిరజా, సంభాద్రి ఉత్సవ కమిటీ వారితో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉధృతి దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యామ్నయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, ఏఎంసీ అనిల్, డిఈఈ శ్రీనివాస్ రావు, సంభాద్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహౌటి, తదితరులు పాల్గొన్నారు

# ఏఐఎస్ఎఫ్ కలెక్టరేట్ ముట్టడి - ఉద్రిక్తం

- అడ్డుకున్న పోలీసులు, తోపులాట
- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల రామకృష్ణ







**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ రూ.8300 కోటట్లు, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తతగా మారింది. ఒకానొక దశలో విద్యార్థులు కలెక్టరేట్ గేట్లను తోసుకొని లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరుపక్షాల మధ్య తోపులాట చోటు చేసుకుంది.
విద్యార్థులు గేట్లు ఎక్కి నినాదాలు చేస్తూ ఏఐఎస్ఎఫ్ జెండాలు ప్రదర్శించారు. ముందుగా కలెక్టరేట్ గేటు ముందు వేలాదిమంది విద్యార్థులతో నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తూ చవతి తల్లి ప్రేమ చూపిస్తోందన్నారు. ఇప్పటికే వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాక పోవడ%శీ%తో కళాశాల నుండి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని తద్వారా వారు చదువులు ముందుకు సాగడం లేదన్నారు. రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశానికి అవసరమైన భావి భారత పౌరుల చదువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, రాజకీయ లబ్ధి కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్న పాలకులు ప్రభుత్వ విద్యను పక్కకు పెడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ హాస్టల్లో గురుకులాల్లో మౌలిక వసతులు ఉండటం లేదని, బోధన బోధనేతర సిబ్బంది లేక ప్రభుత్వ చదువులు ప్రశ్నార్ధకంగా మారాయని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ 8,300 కోట్ల రూపాయలు బకాయిలు విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్లో బకాయి మెస్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించుకుంటే దశలవారీ పోరాటాలను చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, జిల్లా అధ్యక్షులు ఎస్కె షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, ఇనపెల్లి పవన్ సాయి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ వంశీ, సంజయ్, జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్, మహేష్, నవీన్ వివిధ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గణపయ్య ఉత్సవాలలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్



**ములకలపల్లి సెప్టెంబర్ 2 నవభూమి:** ములకలపల్లి మండలం రంగాపురం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న చేవిటిగూడెం మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్. ఈ సందర్భంగా గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని పూజాలు నిర్వహించారు. అనంతరం గ్రామ యువతతో మాట్లాడారు. గణపయ్య నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాటి బాబురావు, గడ్డం ప్రశాంత్, బుక్య సూరిబాబు, తాటి రాజా, కోరం రాంబాబు, ఓరుగటి నరేష్, తాటి దినేష్, తేజవత్ హిమంత్ కుమార్, గుగులోత్ దినేష్, గడ్డం జను, మీడియం అనిల్, గడ్డం హరవీంద్, జారే మహేష్, యర్రగొర్ల వెంకటేష్, బనవత్ ప్రకాష్, గడ్డం నరేంద్ర మరియు కూరపాటి గణేష్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మండల స్కూల్ గేమ్స్, స్పోర్ట్స్ వేడుకలు





**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 2 నవభూమి:** సోమవారం, మంగళవారం నిర్వహించిన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షాట్ పుట్, జావలిన్ త్రో, మొదలయిన గేమ్స్ స్పోర్ట్స్‌లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు మొమెంటో ప్రశంస పత్రాలతో అభినందించారు. ఆరు పాఠశాల నుంచి 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీటిలో గెలుపొందిన విద్యార్థులు జోనల్ గేమ్స్ లలో పాల్గొనే అర్హత సాధించారు. ఈ ముగింపు సమావేశంలో మండల విద్యాధికారి ఉండేటి ఆనంద కుమార్, శంకర్, జి వెంకటేశ్వరరావు, శంకర్ మహదేవన్, శారద, బి వెంకటేశ్వర రావు, కృష్ణారావు, జయరాం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఏవో కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్



**టేకులపల్లి సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ మంగళవారం టేకులపల్లి వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ విధులు, క్రమం (డిఏఓ, ఏడిఏ, ఎంఏఓ, ఏఈఓ) భౌగోళిక స్వరూపం, నూతన పద్ధతులు, నేల స్వభావం, పంటల విస్తీర్ణం, రైతు భరోసా, రైతు భీమా పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్, క్రాప్ లోన్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, కొనుగోలు కేంద్రాల గురించి వివరాలు రాబట్టారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న గోలియా తండా గ్రామంలో పత్తి సాగుచేసిన రైతును పంట వివరాలు పెట్టుబడి ఏమాత్రం పెట్టింది దిగుబడి ఏ మేరకు వస్తుందో తదితర వివరాలను రైతుతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏడిఏ లాల్ చంద్, మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణి, విశాల, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పి. నాగిరెడ్డి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలో పలుచోట్ల నివాళులు అర్పించారు. భరత్ నగర్ కాలనీలో వైఎస్సార్ అభిమాని దేవిరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ... వై.ఎస్.ఆర్. లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

# గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కోనేరు

- భక్తిశ్రద్ధలతో గణేష్‌కి ప్రత్యేక పూజలు పూజలు
- సత్కరించిన మండపాల నిర్వాహకులు









**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని గణేష్ మండపాలు వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) ప్రారంభించారు. మంగళవారం పట్టణంలోని గల కూలీలైన్లో గణేష్ మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు చిన్నిని మండప నిర్వహకులు పట్టు శాలువాలతో సత్కరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక మండపాలన ఏర్పాటు చేసి ఆ మండపాల్లో విగ్నేశ్వరుని ప్రతిమలను ఏర్పాటు చేయడమే గాక భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం మండపాల వద్దకు వచ్చిన భక్తులందరికీ ఆయన అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేయడం రక్షనీయమన్నారు. గత కొన్ని నీళ్ల గా అన్ని వర్గాల ప్రజలు ఇలాంటి సాంప్రదాయాన్ని పాటించడం పరి పాటిగా మారిందన్నారు. కులమతాలకు తావు లేకుండా పండుగలను జరుపుకోవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ రావి రాంబాబు, సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ, ఐకి సత్యనారాయణ, ఆయా ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిలిటెన్సీ పోరాటాలు ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

- గ్రామాల్లో సిపిఐ పార్టీ బలంగా ఉన్నది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ చత్తా చాటుతాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబిర్ పాషా




**మణుగూరు సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** మిలిటెన్సీ పోరాటాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ఎందరో త్యాగాల పునాదుల మీద సిపిఐ గ్రామ గ్రామాన బలోపేతం అయిందని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ తన సత్తా ఏంటో చాటుతుందని, దీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం నాడు కిన్నెర కళ్యాణ మండపంలో పినపాక నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం సరెడ్డి పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ఎన్నో త్యాగాలకు పోరాటాలకు ఉద్యమాలకు కేంద్ర బిందువు అయిందని ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు కొనసాగించి, పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర ఈ ప్రాంత నాయకులది అన్నారు పినపాక నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ కంచుకోటని, ఆనాడు ఈ ప్రాంతంలో పేద ప్రజల పక్షాన కార్మికుల పక్షాన రైతు కూలీల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్మించినటువంటి నాయకులు వారు త్యాగాలు మరువలేనివి అన్నారు. నాయకుల త్యాగాల పునాదుల మీద పార్టీ బలపడిందని గల్లి నుండి ఢిల్లీ వరకు ఎమ్మెల్యే ఎంపీలు జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు ఇలా సొసైటీ, సింగరేణి ఎన్నికల్లో, ఇలా ప్రతి ఎన్నికల్లో సిపిఐ విజయ డంకా మోగించిందని ఈ ప్రాంత తిరుగులేని పార్టీగా కమ్యూనిస్టు పార్టీ నిలిచిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో సిపిఐ మండలాల్లో, గ్రామాల్లో పాత్ర మర్వ లేనిది అన్నారు. పేద ప్రజల కోసం తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం అయోధ్య తన తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీ కోసమే పని చేశారని వారి త్యాగం వృధా కాదని వారి ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గంలో అనేక కొత్త గ్రామాల నిర్మించి, కరెంటు విద్యుత్తు, రోడ్లు, విద్యాలయాలు ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగాయని గుర్తు చేసుకున్నారు. బి టి పి ఎస్ నిర్మాణం కొరకు భూ నిర్వాసితులకు అండగా పోరాటం కొనసాగించి 359 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీది అన్నారు. సింగరేణి నిర్వాసితుల కోసం రైల్వే నిర్వాసితుల కోసం సింగరేణి కార్మికుల పక్షాన పేద ప్రజల కోసం నిరంతరం సిపిఐ అనేక పోరాటాలు కొనసాగించిందన్నారు. పోరాటాలకు పురిటి గడ్డ కేంద్ర పినపాక నియోజకవర్గం అన్నారు. పినపాక నియోజకవర్గంలో అన్ని మండలాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలిచి, తమ సత్తా ఏంటో చూపించాలని పార్టీ బలోపేతం కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అయోధ్య లేని లోటు బాధాకరమని అయిన అందరూ కష్టపడి ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి అయోధ్య ఆశయాన్ని నిలబెట్టాలని మీకు అండగా మేము ఉంటామని వారు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్న లక్ష్మి కుమారి, రేసు ఎల్లయ్య, కమటం వెంకన్న, మువ్వా వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి, పట్టణ కార్యదర్శి లు దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబు, అనంతననేని సురేష్, పద్మనాభ రాజు, వంగర సతీష్, వాగబోయిన రమేష్, కొమరం హనుమంత్, పేరాల శ్రీనివాస్, సబ్క నాగేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు వై రాంగోపాల్, సొందే కుటుంబరావు, ఎడారి రమేష్, ఏర్పుల మల్లికార్జున్, అలవాల సీతారామరెడ్డి, గడ్డం మనోహర చారి పత్తిపాటి నాగేశ్వరరావు, గగొగ్గల కృష్ణ, తోట రమేష్, గడ్డం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం, కొత్తపల్లి సీతా రాములు, వేర్పుల నరేష్,కణితి సత్యనారాయణ, మంగి వీరయ్య వజ్జా వెంకటేశ్వర్లు, సమ్మక్క, నిర్మల సుజాత,సుజాత, వీరమ్మ, లక్ష్మీ, బాడిస సతీష్, నోములరవి, అదెర్ల రాములు, పాయం లక్ష్మయ్య, పాయం కామరాజు, అదెర్ల రాములు,కన్నెబోయిన ప్రసాద్,రంజిత్ వెంకన్న, సుధాకర్ పాల్గొన్నారు



# సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు టీబీజీజికెఎస్ ధర్నా



**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు బిఆర్ఎస్ అనుబంధ సంఘ టీబీజీజి కె ఎస్ యూనియన్ ఆధ్వర్యం లో జరిగిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పాల్గొన్నారు. రాఘవేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ఇచ్చినటువంటి వాగ్దానాలను పూర్తిగా అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందినారన్నారు. కార్మికులకు లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని, ట్రాన్స్ఫర్లు ఆపాలని ఎన్నికల, ముందు ప్రభుత్వం ఇచ్చినటు వంటి వాగ్దానం అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిఆర్ఎస్ టీబీజీకె ఎస్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ ఎగ్జిబిషన్ కార్యక్రమం



**భద్రాచలం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ విభాగం ఆధ్వర్యంలో బోటనీ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. మంగళవారం నాడు కళాశాల లైఫ్ సైన్స్ విద్యార్థులు వివిధ మొక్కలకు సంబంధిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి వాటి గురించి క్లుప్తంగా వివరించారని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి పట్టణం లోనీ మహాత్మా జ్యోతి రావ్ పూలే గురుకుల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సందర్శించి తమ సందేహాలను నివృత్తి చేసుకొని, చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అధ్యాపకులను, ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులోనీ సృజనాత్మకతను, ఆలోచన విధానాన్నీ మెచ్చుకొని బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హవీల, అకాడమిక్ కోఆర్డినేట్ హిమజ, బోటనీ విభాగాధిపతి డా సమీర, ఊర్వశి, డా.శ్రీను, సుధాకర్, డా. కపిల భారతీ, డా. శ్రీలత, డా. రాగ సుమ, డా. వెంకటేశ్వర్లు, పావని, కనక రత్నం, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు ఎంఈఓగా వాసవీ దేవి

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 2 :** ఏనుకూరు మండల విద్యాశాఖ అధికారిగా ఎన్ వి ఎన్ ఏ వాసవి దేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈఓ గా పనిచేసిన మన్మోహన్ రెడ్డి పదవి విరమణ చెందడంతో ప్రస్తుతం వాసవి దేవి ఏన్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఇన్చార్జి ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిందని తెలుసుకున్న పి ఆర్ టి యు, యుటిఎఫ్ నాయకులు సీఆర్పీలు సిబ్బంది కలిసి ఆమెను అభినందించారు.



# కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం చేయాలి

## ■ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వివిధ శాఖల అధికారులతో సమావేశం






**భద్రాచలం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** ఏజెన్సీ మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు ఆది కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా సేవ, సంకల్ప, సమర్పణ అనే నినాదంతో వివిధ శాఖల అధికారులు గిరిజనులను చైతన్య పరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,ఇతర శాఖల అధికారులు మరియు మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం అవ్వడానికి మండల్ లెవెల్ శిక్షకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల్ లెవెల్ శిక్షకులకు పలు సూచనలు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, వారి జీవన శైలి, పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయని, ఆ గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామంలోనీ గిరిజన యువకులు మరియు మహిళల సహాయంతో గ్రామములో ఇంటింటికి మరియు పొలాల గట్ల వెంబట తిరిగి సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లవ్లీ వుడ్, ఫారెస్ట్ మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్వాడి మరియు పాఠశాల భవనాలు, జీవిత బీమా, ఆది సురక్ష బీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి కావలసిన వారికి అక్కడే దరఖాస్తులు రాయించుకొని పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్స్ చెప్పింది ప్రతి అంశం మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ శిక్షకులు శ్రద్ధగా విని గ్రామములో తప్పనిసరిగా అమలు చేయాలని, గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం ఫోటో కవరేజ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా చేయాలని అన్నారు గిరిజనుల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ప్రతి శాఖ అధికారి నిర్లక్ష్య వైఖరి కనబరచకుండా ప్రత్యేక శ్రద్ధతో అమలుచేసి ప్రతి ఒక్క గిరిజనులకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పి ఓ రాహుల్ మాట్లాడుతూ సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్ ద్వారా విడుదల అయ్యే సంక్షేమ పథకాలు గిరిజన గ్రామాలలో అమలవు తున్నాయని, ఈ పథకాలు గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు అందించి వారి సంక్షేమానికి దోహదపడుతున్న అధికారులు గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని, ఈ పథకాలు ప్రతి గిరిజనులకు అందించి వారి జీవనోపాధికి మరియు సంక్షేమానికి లబ్ధి చేకూరేల మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ఆది కర్మయోగి అభియాన్ అనే కొత్త కార్యక్రమం అమల్లోకి తీసుకువచ్చిందని, ఈ పథకాలు గ్రామములో విస్తృతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా కొన్ని శాఖలను గుర్తించి వారికి స్టేట్ లెవెల్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, ఫారెస్ట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, రూరల్ వాటర్ డిపార్ట్మెంట్ శాఖల అధికారులు గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఇక్కడ మూడు రోజులు శిక్షణ అందిస్తారని, శిక్షణ తీసుకున్న అధికారులు ఈనెల 9, 10 తేదీలలో గ్రామాలలో పర్యటించి గ్రామంలోని ఎన్జీవోస్ సహకారంతో వ్యక్తిగత మరియు కమ్యూనిటీ పరంగా బెనిఫిట్స్ గురించి గిరిజన ప్రజలకు తెలియజేసి వారి సంక్షేమానికి పాటుపడే విధంగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి ముందుకు తీసుకొని పోవాలని ఆయన అన్నారు.ఆది కర్మయోగి అభియాన్ పథకం మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న 19 మండలాలలోని 130 గ్రామాలలో పగడ్బందీగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలతో పాటు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద గ్రామాలలో బ్లాక్ లెవెల్ అధికారులు చేపట్టవలసిన కార్యాచరణ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిడబ్ల్యుఓ స్వర్ణలత లేనినా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు,జిల్లా మాస్టర్ శిక్షకులు మధువన్, మాధవరావు, జస్వంత్ ప్రసాద్, సంతోష రూపా, సలీం మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి: పివైఎల్

## ■ ఎంపీడీవోకి వినతి, కార్యాలయం ముందు ధర్నా





**గుండాల సెప్టెంబర్ 2 నవభూమి:** ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) గుండాల కమిటీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ముఖ్య అతితిగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు. వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు, గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ దశల వారీ ఆందోళనా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) మండల అధ్యక్షులు తాటి రమేష్, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ప్రభాకర్, పూనేం అనిల్, అరెం రామారావు, కల్తీ ప్రభాకర్, ఈసం సుధాకర్, మోకాళ్ళ పోతయ్య, చింత కోటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**భద్రాచలం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసమే బతికి ప్రగతి కోసమే జీవించిన మహా నాయకుడు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ 108 వాహనాలు వివిధ ప్రభుత్వ పథకాలు మలు చేసి చరిత్రలో నిలిచారని అన్నారు. చరిత్ర మర్చిపోలేని పేరు జనం గుండెల్లో శాశ్వతంగా నిలచిపోయిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన నిందితుడి అరెస్ట్



**బూర్గంపాడు సెప్టెంబర్ 2 నవభూమి:** బూర్గంపాడు గ్రామంలో షేక్ షంషేర్ పాషా అనే వ్యక్తి గత కొంతకాలం నుండి అప్పులు చేసి గత నెల రోజుల నుండి ఏపని చేయకుండా ఇంటి దగ్గరే ఉంటూ వృధా ఖర్చులు చేస్తుంటే ఇలా ఎందుకు చేస్తున్నావ్ అని తన భార్య షేక్ మహిముదా అడిగినందుకు కోపంతో ఆమె గొంతు నులిమి చంపేశాడు. ఈ సంఘటనపై మృతురాలి తల్లి అయినా షేక్ సలీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని నిందితుడు షేక్ షంషీర్ పాషా ను పాల్వంచ సీఐ సతీష్ అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు

## వైఎస్సార్ ఆశయాలు సాధనకు కృషి చేయాలి



**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 2:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఏన్కూరులో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ నాయకులు,వేముల కృష్ణ ప్రసాద్,భూక్యా లాలు నాయక్,మేడ ధర్మారావు,ప్రభావతి రెడ్డి,జేరిపోతుల సుందర్ రావు,లచ్చిరాం నాయక్, వాసిరెడ్డి సత్యనారాయణ,లెనిన్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన రాష్ట్ర హౌసింగ్ ఎండి







**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 2 :** మండలంలోని ఆరెంపుల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ రాష్ట్ర హౌసింగ్ ఎండీ పీవీ గౌతమ్ ఖమ్మం రూరల్ మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బండి జగదీష్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. గ్రామంలో వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. అలానే సకాలంలో లబ్ధిదారుల ఖాతాలో నిర్మాణ దశలను బట్టి నగదు జమ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## టిఎల్ పేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు




**ఏన్కూరు, నవభూమి,సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను మండల పరిధిలో టిఎల్ పేట గ్రామంలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లింగన్నపేట ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆ సంఘం అభిమానులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయ కన్నా ముందు సినీ రంగంలో ఎంతో కష్టపడి ఎన్నో సినిమాలు తీసి, ఎన్నో అవార్డులు పొంది సినిమా రంగంలో ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించారని కొనియాడారు. చిన్ననాటి నుండి సేవ దృక్పథం కలిగిన పవన్ కళ్యాణ్ సినిమా రంగంతో పాటు రాజకీయరంగంలో సైతం ఒకేసారి ఉప ముఖ్యమంత్రి పదవి అలంకరించడం మున్నూరు కాపులకు గర్వకారణం అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో సైతం జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమితో అత్యధిక స్థానాలు సాధించి జనసేన పార్టీ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు వేముల కృష్ణప్రసాద్, పాశం వెంకటేశ్వర్లు, పాశం శ్రీనివాసరావు, పాశం వెంకన్న,అలాస్పురి నాగరాజు, గిద్ద గిరి సత్యనారాయణ,కొవ్వూరి మహేష్,పాశం భరత్,వడ్డే రాజా, కొవ్వూరి అశోక్, సాదం నాగేశ్వరరావు,ఇల్లూరి ఫణిందర్, అశోక్ పాల్గొన్నారు

## తల్లాడలో మాజీ ఎమ్మెల్యే నిరసన కార్యక్రమంలో భారీగా హాజరైన నాయకులు







**తల్లాడ, నవభూమి,సెప్టెంబర్ 2:** తల్లాడ లో నిరసన కార్యక్రమంలో భారీగా హాజరైన నాయకులు, కాలేశ్వరం ప్రాజెక్ట్, గోదావరి జలాలను ఆంధ్రకే తరలించే కుట్ర చేస్తుందని, బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన గా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల నిరసనకు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ మండలంలో రింగ్ రోడ్ లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ, కుమ్మక్కై ప్రాజెక్టుని ఆపే ప్రయత్నం చేస్తుందని ఇది తగదని తెలంగాణలోని వీడి భూముల్లో బంగారం పండించే విధంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుతుందన్నారు. దీనిని ఎండగట్టే ప్రయత్నం వెనుక ప్రభుత్వం నీచమైన రాజకీయాలు చేస్తుందని ధ్వజమెత్తారు. శరీరంలో ఏదైనా భాగం జబ్బు వస్తే దానిని బాగు చేసుకుంటాం అలాగే కాలేశ్వరం ప్రాజెక్టులో వేదిక భాగం దగ్గర ఒక పిల్లర్ కుంగిపోయిన విషయం తెలిసినదే కానీ బాగు చేయాల్సింది పోయి దాన్ని పూర్తిగా శాశ్వతంగా మూసివేసి కుట్ర చేస్తుందని, ఇతర రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే విధంగా ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ ఎన్నికల ముందు నాగార్జునసాగర్ ద్వారా పంటలు నిరంతక పోతే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంలో ఇదే కాలేశ్వరం నీరు బయన్న వాగు ద్వారా పాలేరు చెరువుల నింపి పంట పొలాలకు అందించిన ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రజలు ఈ విషయాన్ని మర్చిపోవద్దు అని వారన్నారు. ఎన్ని వాన్లు వచ్చినా ఎన్ని వరదలు వచ్చినా పది లక్షల క్యూసెక్కుల వరదలు వచ్చినా దృఢంగా తట్టుకొని నిలబడి ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తిగా ఎండగట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని అలాగే బి ఆర్ఎస్ పార్టీని కెసిఆర్ ని బదనాం చేయాలని సిబిఐ విచారణతో సాగుతో తెలంగాణ అస్తిత్వంపై మోడీ మరియు రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ 16వ వర్ధంతి



**బూర్గంపాడు సెప్టెంబర్ 2 నవభూమి:** మండల కేంద్రంలో కృష్ణ సాగర్ పంచాయతీ పరిధిలో బత్తుల నగర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కి ఘన నివాళులర్పించిన కృష్ణ సాగర్ మాజీ ఉపసర్పంచ్ సొందే గోవింద్ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అన్నదాతల ఆరాధ్యదైవం-ఆరోగ్యశ్రీ రూపకర్త పేదగుండెల ఆపద్బాంధవుడు మరుపురాని మహానేత వై.యస్.రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన స్ఫూర్తిని కొనియాడుతూ ఘన నివాళులర్పించిన మాజీ ఉపసర్పంచ్ సొందే గోవిందు, కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో తాటి భాస్కర్, జిమిడి చరణ్, ఎస్ కే జానీ, కె సయ్యు, జోగయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్యాలయంలో మోడల్ సోలార్ విలేజ్ స్కీంపై అవగాహన సదస్సు



**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 2:** అన్నారుగూడెం గ్రామం పంచాయతీలో తల్లాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మోడల్స్ సోలార్ విలేజ్ స్కీం పై ప్రత్యేక ప్రచార కార్యక్రమం అవగాహన సదస్సులో భాగంగా డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్ శ్రీమతి ఆశాలత, ఎస్సీ ఎన్పీడీసీఎల్ శ్రీ శ్రీనివాస చారి, ఏ డి ఈ సతీష్ ఏ ఈ శ్రీ ప్రసాద్, డిస్టిక్ మేనేజర్ రెడ్కో శ్రీ అజయ్ ఎంపీడీవో సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సోలార్ వల్ల కరెంటు ఆదాతో పాటు ఆరు నెలలకు ఒకసారి మనం వాడుకునే విద్యుత్తును బట్టి విద్యుత్ శాఖ వారు తిరిగి మళ్లీ ఎవరైతే ఈ సోలార్ సిస్టం పెట్టుకుంటారో మిగిలిన కరెంటుకు వారికి అమౌంట్ చెక్కు రూపంలో అందించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం కూడా సబ్సిడీలు పెట్టుకునే వ్యక్తులకు 75 వేలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నారు దీని ద్వారా గృహ ఉపకరణ సంబంధించిన అన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు మోటార్, ఏసీ ,కూలర్, రైస్ కుక్కర్, వాటర్ హీటర్, ఎలక్ట్రానిక్ విద్యుత్త్ మొత్తం కూడా ఈ సోలార్ ద్వారా పొందవచ్చు కనుక ఈ విధంగా ప్రజలందరూ వినియోగించవలసిందిగా. ప్రజలు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు గ్రామంలో సౌరశక్తిపై వినియోగంపై అవగాహన పెంపొందించటమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని అధికారులు తెలిపారు

## కొత్తగూడెం రైల్వే పోలీస్, ట్రైన్ లోకో పైలట్‌ల ఆర్థిక సహకారంతో ఆధ్వర్యంలో బేతంపూడి పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్, పెన్స్ పెన్సిల్స్, ఫ్రూట్స్ పంపిణీ



**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం రైల్వే పోలీస్, ట్రైన్ లోకో పైలట్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో బేతంపూడి టేకులపల్లి మండలం ప్రాథమిక పాఠశాల గిరిజన విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తున్న బి.హారతి ఉపాధ్యాయురాలు కృషితో విద్యార్థులకు బ్యాగ్స్, ఎగ్జామ్ ఫ్యాడ్, పెన్స్, పెన్సిల్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రైల్వే ఆర్పీ ఎఫ్ ఇన్స్పెక్టర్ టీవీఆర్ క్రిష్ణ, ట్రైన్ డ్రైవర్ ఉపేందర్, సుబ్రమణ్యం, జి ఆర్ పి, ఆర్పీ ఎఫ్ కానిస్టేబుల్స్ అశోక్, మధుకర్, సర్వారం పే- సెంటర్ ఇంచార్జ్ హెచ్ ఎం పి. శ్రీనివాస్, రమేష్, బేతంపూడి హెచ్ ఎం పాపారావు , ఉపాధ్యాయురాలు వెంకటరమణ, హారతి నాన్యతండా ఉపాధ్యాయులు భాస్కర్ రావు, కృష్ణకుమారి, బేతంపూడి మాజీ సర్పంచ్ లలిత జెత్ రాం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఘనంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుక



**భద్రాచలం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** పాత మార్కెట్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే మహా నేత అని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పేదల ఆవేదనలను అర్థం చేసుకుంటూ, రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, విద్యార్థులు, మహిళలు, కార్మికులు సమాజంలోని ప్రతి వర్గం కోసం ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయి. అని రైతు బంధు, ఆరోగ్యశ్రీ వంటి పథకాల రూపంలో ఆయన ప్రారంభించిన సేవలు కోట్లాది ప్రజల జీవితాలలో వెలుగు నింపాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్. సీ సెల్ అధ్యక్షులు చింతిరాల. రవికుమార్, సీనియర్ నాయకులు కోమనపల్లి ఆదినారాయణ, అడబాల వెంకటేశ్వర రావు, బంధం శ్రీనివాస్, తమ్మళ్ల వెంకటేశ్వర్లు, గానుగ రమణ, బత్తుల సాంబయ్య, సేవాదళ్ మండల అధ్యక్షులు శీలం రామ్మోహన్ రెడ్డి, కార్తీక్, సిద్ధి గణేష్, తాతరావు, ఐఎన్ టీయుసీ నాయకులు మాధవరావు, ఎస్ఎస్సి రావు, మహిళా కాంగ్రెస్ నాయకులు సరిత, హసీమ, జయ, జయమ్మ, పద్మ ప్రియా పాల్గొన్నారు

## అన్ని దానాల కన్న అన్న దానం మిన్న: ఖమ్మం రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 2:** అన్ని దానాల కన్న అన్న దానం ఎంతో మిన్న అని ఖమ్మం రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో రైస్ మిల్లు సెంటర్లో గత 15 సంవత్సరాల నుంచి యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపం వద్ద అదే గ్రామానికి చెందిన నంద్యాల కుటుంబ సభ్యులు మంగళ వారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ తహశీల్దార్, ఆర్ ఐ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. గణేష్ మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాల ధారణ చేసిన స్వాములు గణేష్ మండపం వద్ద పూజలు నిర్వహించారు. గత 15 ఏళ్లుగా యూత్ సభ్యులు గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. మహాన్నదానం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల భద్రయ్య, సుగుణమ్మ, గ్రామస్తులు అంబేద్కర్, సోమనబోయిన సత్యనారాయణ, లింగయ్య, తోట



శ్రీనివాస్, కందుల విజయ్, సీతయ్య, శ్రీలాల్, ఉపేందర్, చందు, తిరుపయ్య, సురేష్, నంద కిషోర్, సాయి, వీరయ్య, జయంత్, సాత్విక్, విక్రమ్ పాల్గొన్నారు

## నేడు ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

### భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్




**భద్రాచలం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3 తేదీన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు మేధావులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కనీసం విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లో విఫలమైందన్నారు. అద్దె భవనంలో ఉంటున్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని, భద్రాచలం కేంద్రం గా ఉన్న జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న డీఈఓ ఎంఈఓ పోస్ట్ భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంపత్ చందర్రావు కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట బైపాస్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా

### - కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన బీఆర్ఎస్ - తెలంగాణ రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది - టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 2 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కుట్రపూరిత విధానాలను అవలంబిస్తూ అటు రైతులను, ఇటు ప్రజలను మోసం చేస్తున్నాయని బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ విమర్శించారు. రైతులకు యూరియా కొరత సృష్టిస్తున్నాయని, ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టుల అవకతవకలు జరిగాయని కేసీఆర్ పై సిబిఐ ఎంక్వయిరీ వేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సూచనలతో మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట బైపాస్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దీంతో బైపాస్ రోడ్డుపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో రాకపోకలు స్తంభించాయి. ధర్నా కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టును సిబిఐకి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, స్థాయికి మించిన హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లి ఎందుకు ఎన్ని కుయుక్తులు పండిన కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయలేరని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



